# PARTICIPANT HANDBOOK



IT/ITeS

Language:
Telegu

# COMPUTER BASICS

N·S·D·C
National
Skill Development
Corporation

Orion Edutech
ISO 9001:2015 CERTIFIED
Funded Partner of NSDC

# Computer Basics

## కంప్యూటర్ యొక్క ప్రాథమిక అంశాలు

Orion Edutech™
ISO 9001:2008 CERTIFIED
An NSDC Partner Company

Orion House, 28, Chinar Park, Rajarhat Road
Kolkata – 700157, Ph.: +91 33 40051635

www.orionedutech.com

# విషయ సూచిక (కంప్యూటర్ యొక్క ప్రాథమిక అంశాలు)


**అధ్యాయము 1 కంప్యూటర్ గురించిన ప్రాథమిక అంశాలు**

కంప్యూటర్, ప్రయోజనాలు, చరిత్ర, వర్గీకరణ, కాంపొనెంట్లు

**అధ్యాయము 2: విండోస్ ఎక్స్.పి (Windows XP)**

విండోస్ ఎక్స్.పి (Windows XP), ఫీచర్లు, నోట్ ప్యాడ్, వర్డ్ ప్యాడ్

**అధ్యాయము 3: విండోస్ ఎక్స్.పి**

MS పెయింట్

**అధ్యాయము 4: విండోస్ ఎక్స్.పి**

ఫైల్స్ మరియు ఫోల్డర్ల యొక్క యాజమాన్యము, సిస్టమ్ ఫోల్డర్లు, UDF, కాపీ, కట్ అండ్ పేస్ట్

**అధ్యాయము 5: విండోస్ ఎక్స్.పి**

స్టార్ట్ మెనూ ధర్మములు, టాస్క్ బార్ ధర్మాలు, డిస్ ప్లే ధర్మాలు

**అధ్యాయము 6: విండోస్ ఎక్స్.పి**

రీసైకిల్ బిన్ ప్రాపర్టీస్, రీజియనల్ సెట్టింగ్స్, జిప్ చేయబడిన ఫోల్డర్లు

**అధ్యాయము 7: విండోస్ ఎక్స్.పి**

షార్ట్ కట్, క్యాలికులేటర్, సర్చ్

**అధ్యాయము 8: విండోస్ 7**

విండోస్ 7, సిస్టమ్ అవసరా, కొత్త ఫీచర్లు (ఇంటర్ ఫేస్, గ్యాడ్జెట్లు, ఏరోపిక్)

**అధ్యాయము 9: ఎంఎస్ ఆఫీస్**

ఎంఎస్ ఆఫీస్, చరిత్ర, MS ఆఫీస్ 2010, అప్లికేషన్లు

**అధ్యాయము 10: వర్డ్ 2010**

MS వర్డ్ 2010, ఇంటర్ ఫేస్, పేజ్ సెటప్, సింపుల్ ఫార్మాటింగ్

**అధ్యాయము 11: వర్డ్ 2010 (WORD 2010)**

టెక్స్ట్ ఫార్మాటింగ్, పేరాగ్రాఫ్ ఫార్మాటింగ్, బోర్డర్ మరియు షేడింగ్

**అధ్యాయము 12: వర్డ్ 2010**

బుల్లెట్లు మరియు నంబరింగ్, చేంజ్ కేస్, డ్రాప్ క్యాప్

**అధ్యాయము 13: వర్డ్ 2010 (WORD 2010)**

ట్యాబ్ సెట్టింగ్, పేజ్ బ్రేక్, కాలమ్స్

**అధ్యాయము 14: వర్డ్ 2010 (WORD 2010)**

హెడర్ & ఫుటర్, హైపర్ లింక్

**అధ్యాయము 15: వర్డ్ 2010**

ఆటో కరెక్ట్, ఫైండ్ అండ్ రీప్లేస్, ప్రదర్శనల పిక్చర్, క్లిప్ ఆర్ట్, షేపులు, స్మార్ట్ ఆర్ట్, స్క్రీన్ షాట్

**అధ్యాయము 16: వర్డ్ 2010 (WORD 2010)**

పట్టిక, పట్టిక యొక్క రకాలు, పట్టిక ధర్మాలు

**అధ్యాయము 17: వర్డ్ 2010 (WORD 2010)**

మెయిల్ మెర్జ్, మెయిల్ మెర్జ్ యొక్క పద్ధతులు

**అధ్యాయము 18: ఎక్సెల్ 2010 (Excel 2010)**

ఎంఎఎస్ ఎక్సెల్ 2010, షీట్ ధర్మములు, ఇంటర్ ఫేస్




**అధ్యాయము 19: ఎక్సెల్ 2010 (Excel 2010)** ____
సెల్ ఫార్మాటింగ్
**అధ్యాయము 20: ఎక్సెల్ 2010 (Excel 2010)** ____
సెల్ అడ్రస్ ను ఉపయోగించి లెక్కింపు, ఫార్ములాను ఉపయోగించి లెక్కింపు
**అధ్యాయము 21: ఎక్సెల్ 2010** ____
SUMIF ఫంక్షన్, IF ఫంక్షన్, AND, OR, NOT ఫంక్షన్
**అధ్యాయము 22: ఎక్సెల్ 2010 (Excel 2010)** ____
ఆటో ఫార్మాట్, సార్ట్, గ్రూప్, సబ్ టోటల్
**అధ్యాయము 23: ఎక్సెల్ 2010 (Excel 2010)** ____
ఫిల్టర్, కామెంట్, వ్యాలిడేషన్
**అధ్యాయము 24: ఎక్సెల్ 2010 (Excel 2010)** ____
ఛార్ట్, ఛార్టును క్రియేట్ చేయుట, ఛార్ట్ రకాలు, ఛార్ట్ ధర్మములు
**అధ్యాయము 25: ఎక్సెల్ 2010 (Excel 2010)** ____
ఫ్రీజ్ పేన్స్, పేజ్ సెటప్, పేజ్ బ్రేక్ సెట్టింగ్, పాస్ వర్డ్ రక్షణ
**అధ్యాయము 26: పవర్ పాయింట్ 2010**
ఎంఎస్ పవర్ పాయింట్ 2010, ఇంటర్‌ఫేస్, స్లైడ్‌లను తయారు చేయుట
**అధ్యాయము 27: పవర్ పాయింట్ 2010** ____
స్లైడ్‌లను ట్రాన్సిషన్, కస్టమ్ యానిమేషన్, స్లైడ్ షో
**అధ్యాయము 28: పవర్ పాయింట్ 2010** ____
ట్యాబును ఇన్సర్ట్ చేయడం, ట్యాబును డిజైన్ చేయడం
**అధ్యాయము 29: ఇంటర్నెట్** ____
ఇంటర్నెట్, హిస్టరీ, లాభాలు, తరచుగా వాడే పదాలు
**అధ్యాయము 30: ఇంటర్నెట్** ____
ఈ-మెయిల్ ఐడి, ఈ-మెయిల్ పొందడం, ఈ-మెయిల్ పంపడం, రిప్లై, ఫార్వాడింగ్, ఎటాచ్‌మెంట్
**అధ్యాయము 31: ఇంటర్నెట్** ____
సోషల్ నెట్‌వర్కింగ్, బ్లాగ్, బ్లాగ్‌ను క్రియేట్ చేయుట, నోట్
**అధ్యాయము 32: ఔట్‌లుక్ 2010** ____
ఆఫ్‌లైన్ ఈ-మెయిల్, ఎంఎస్ ఔట్‌లుక్ 2010, అకౌంట్ కాన్ఫిగరేషన్
**అధ్యాయము 33: ఔట్‌లుక్ 2010** ____
మెయిల్ కంపోజ్ చేయడం, ఎటాచ్‌మెంట్, పంపడం మరియు అందుకోవడం, సిగ్నేచర్, అడ్రస్ బుక్, డిస్ట్రిబ్యూషన్ లిస్ట్
**అధ్యాయము 34: CommNet కామ్‌నెట్** ____
కామ్‌నెట్ (Commerce @ Internet), ఆన్‌లైన్ రైల్వే టికెట్ బుకింగ్, ఆన్‌లైన్ ట్రావెల్ బుకింగ్, నెట్ బ్యాంకింగ్, ఆన్‌లైన్ షాపింగ్, ఆన్‌లైన్ మూవీ టికెట్ బుకింగ్
**అధ్యాయము 35: పిసి నిర్వహణ** ____
యాడ్ రిమూవ్ ప్రోగ్రామ్స్, యూజర్ అకౌంట్ మేనేజ్‌మెంట్, వైరస్, యంటీవైరస్, డివైజ్‌లు
**అధ్యాయము 36: పునశ్చరణ** ____
పునశ్చరణ, సందేహాల స్పష్టీకరణ



# అధ్యాయము 1

## కంప్యూటర్ గురించిన ప్రాథమిక అంశాలు

**ఉద్దేశ్యము:**

- కంప్యూటర్
- ప్రయోజనాలు
- చరిత్ర
- వర్గీకరణ
- కాంపొనెంట్లు

---

## కంప్యూటర్

**"కంప్యూటర్ అనేది ఒక ఎలెక్ట్రో-యాంత్రిక ఉపకరణము. ఇది వినియోగిస్తున్న వారి వైపు నుండి ఇన్ పుట్ (సమాచారము) తీసుకొని, దానిని ప్రాసెసింగ్ చేసిన తర్వాత, వినియోగించు వారికి ఔట్ పుట్ ను ఇస్తుంది".**

ఇన్ పుట్: ఇన్ పుట్ అనగా, పరిష్కారము తెలుసుకొనుటకు, వినియోగిస్తున్న వ్యక్తి కంప్యూటరుకు ఇచ్చే ఆదేశాలు లేదా సూచనలు.

**ప్రాసెసింగ్:** కంప్యూటరుకు మన భాష తెలియదు. బైనరీ భాష అయిన 0110011001100 మాత్రమే దానికి తెలుసు. కంప్యూటర్ మొదట మన భాషను అర్థం చేసుకోవడానికి దానిని బైనరీకి మార్పిడి చేస్తుంది, మరియు ఫలితాన్ని వినియోగదారు అర్థం చేసుకోగలగడానికి వీలుగా ఆ తర్వాత బైనరీ డేటాను మళ్ళీ వినియోగదారు యొక్క భాషకు మార్పిడి చేస్తుంది.

**ఔట్ పుట్:** ఔట్ పుట్ అనగా, ఒక నిర్దిష్ట ఇన్ పుట్ పట్ల కంప్యూటర్ చే ఇవ్వబడిన ఫలితము.

ఉదాహరణకు ఒక వినియోగదారు 2+2 యొక్క ఫలితము తెలుసుకోవాలనుకుంటున్నాడని అనుకుందాం. ఈ ఉదంతములో 2+2 అనేది ఇన్ పుట్ అవుతుంది. ఈ ఇన్ పుట్ ను గ్రహించిన తర్వాత, ఆ ఇన్ పుట్ ను అర్థం చేసుకోవడానికై కంప్యూటర్ దానిని బైనరీ భాష లోనికి మారుస్తుంది, తర్వాత ఫలితాన్ని బైనరీలో సృష్టించి, ఆ ఫలితాన్ని వినియోగదారు భాషలోనికి మార్పిడి చేసి, ఆ తర్వాత ఆ ఫలితాన్ని 2+2=4 గా మానిటర్ పై చూపుతుంది. ఈ ఫలితమే ఔట్ పుట్ అవుతుంది.

## ఒక కంప్యూటర్ యొక్క ప్రాథమిక ప్రయోజనాలు

### వేగము

ఇది, భారీ మొత్తములో పనిని కొద్ది సెకన్లలోనే నిర్వర్తించగలుగుతుంది. ఒక మనిషి రోజంతా చేసే ఒక నిర్దిష్టమైన పనిని కంప్యూటర్ అతి తక్కువ సమయములోనే చేయగలుగుతుంది. కంప్యూటర్ యొక్క వేగాలను మైక్రోసెకన్లు, నానోసెకన్లు మరియు పికోసెకన్లలో సైతమూ లెక్కిస్తారు.

### ఖచ్చితత్వము

కంప్యూటర్ 100 శాతం ఖచ్చితమైనది మరియు అదే ఖచ్చితత్వముతో అంకెల గణనలను మరియు తార్కికమైన పనులను నిర్వర్తించగల సామర్థ్యము కలది. మానవులు చేసే తప్పుల తరఫున మాత్రమే కంప్యూటర్ తప్పులు చేయగలుగుతుంది. అసంబద్ధమైన డేటాను ఫీడ్ చేయడం వల్ల గానీ లేదా ప్రోగ్రామరుచే తప్పుగా సెట్టింగ్ చేయబడటం వల్ల కానీ అది జరగవచ్చు.

### జాగరూకత

మీరు గనక ఎడతెరపి లేకుండా మూడు గంటల పాటు గనక పని చేసినట్లయితే, మీరు ఏకాగ్రత కోల్పోయినట్లుగా, అలసిపోయినట్లుగా మరియు ఏకబిగిన పని చేసినట్లుగా భావన చెందుతారు. అయితే కంప్యూటరు అలాంటి వాటన్నింటికీ అతీతముగా ఉండి అదే వేగము మరియు అదే ఖచ్చితత్వముతో మీరు ఫలితాన్ని పొందగలుగుతారు.


**చాతుర్యము**

కంప్యూటర్ అనేక పనులను ఒకే కాలములో చేయగలదు. డేటా ప్రాసెసింగ్ పనులు, ముందస్తు వాతావరణ సూచనలు, టికెట్ రిజర్వేషన్ అవసరాలు, మల్టీమీడియా డిజైనింగ్, యానిమేషన్ మున్నగు వాటిలో దీనిని ఉపయోగిస్తారు.

## కంప్యూటర్ల యొక్క చారిత్రక అభివృద్ధి

గత అనేక దశాబ్దాలుగా అనేక మంది యొక్క అసంఖ్యాకమైన అన్వేషణలు, ఆలోచనలు, మరియు పరిణామాల యొక్క అంతిమ ఫలితము నేటి ఆధునిక కంప్యూటర్. ఆటోమేటిక్ డేటా ప్రాసెసింగ్ యొక్క చరిత్ర, ఆటోమేటిక్ మెకానికల్ క్యాలికులేటరును రూపొందించాలని 1830 లో ఇంగ్లాండు లోని కేంబ్రిడ్జ్ యందు ఛార్లెస్ బాబ్బేజ్ గారు చేసిన ప్రయత్నముతో ప్రారంభమయింది. మొత్తం కంప్యూటర్ ఉద్భవాన్ని కొన్ని నిర్దిష్ట సంఖ్యలోని తరాలుగా విభజించడం జరిగింది.

**మొదటి తరము కంప్యూటర్లు**



యూనివాక్ (UNIVAC- యూనివర్సల్ ఆటోమేటిక్ కంప్యూటర్) అనేది మొట్టమొదట అందుబాటులోనికి వచ్చిన సాధారణ ఆవశ్యక విద్యుత్ కంప్యూటర్ మరియు మొదటి తరము విద్యుత్ కంప్యూటర్ యొక్క ప్రారంభముగా గుర్తించబడినది. మొదటి తరం విద్యుత్ కంప్యూటర్లు వాక్యూం ట్యూబులను కలిగి ఉండేవి. ఈ కంప్యూటర్లు పరిమాణములో పెద్దవిగా ఉండి, వీటికి ఎయిర్ కండీషనింగ్ అవసరమై ఉండేది. ఇన్ పుట్ మరియు ఔట్ పుట్ యూనిట్లు పంచ్ చేయబడిన కార్డ్ రీడరు మరియు కార్డ్ పంచ్ లుగా ఉండేవి.

రెండవ తరము కంప్యూటర్లు


ఈ కంప్యూటర్లలో ట్రాన్ సిస్టర్లు మరియు ధృఢమైన స్థితిలో గల ఇతర ఉపకరణాలను కలిగి ఉండేవి. వాటి సర్క్యూట్లు వాక్యూం ట్యూబుల కంటే చిన్నవిగా ఉండి తక్కువ వేడిని పుట్టించేవి. అందువల్ల, రెండో తరం కంప్యూటర్లకు తక్కువ విద్యుత్తు అవసరమై ఉండి, ఎక్కువ వేగము, విశ్వసనీయత కలిగి ఉండేవి. ఐబిఎం 1401 అనేది అత్యంత ప్రజాదరణ పొందిన రెండవ తరం కంప్యూటర్ గా ఉండేది.



(b) A transistor

**మూడవ తరము కంప్యూటర్లు**

ఒక ఎలెక్ట్రానిక్ సర్క్యూట్ యొక్క అన్ని మూలకాలూ సమకూర్చబడిన ఈ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లు (IC) ఒక సన్నని సిలికాన్ వేఫర్ లో ఉంటాయి. మూడవ తరం కంప్యూటర్లు, రెండో తరం కంప్యూటర్ల కంటే మరింత చౌకైనవి మరియు మరింత విశ్వసనీయమైనవి. FORTRAN మరియు COBOL వంటి ఉన్నత స్థాయి భాషలను ఉపయోగించడానికి మూడవ తరం కంప్యూటర్లు వీలు కలిగిస్తాయి. మినీ కంప్యూటర్లు కూడా మూడవ తరం కంప్యూటర్లలోని అభివృద్ధికర పరిణామాలలో ఒకటి.



An IC [illegible]

**నాల్గవ తరము కంప్యూటర్లు**

మూడవ తరం కంప్యూటర్ల కంటే మరింత చిన్నవిగానూ మరియు మరింత వేగంగానూ నడిచే వీలు కలిగించే సరికొత్త టెక్నాలజీని వినియోగించుకొని నాల్గవ తరం కంప్యూటర్లు 1970 లలో ఆవిర్భవించాయి. అనేక కొత్త రకాల టెర్మినల్స్ మరియు కంప్యూటర్ అందుబాటు కల్పన ఆశయము కూడా ఈ సమయములో వృద్ధి అయింది.

నాల్గవ తరం కంప్యూటర్ల ఆవిర్భావానికి దారి తీసిన గొప్ప అన్వేషణలలో లార్జ్ స్కేల్ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లు (LSI) ఒకటి. LSI అనేది, వేలాది చిన్న ఎలెక్ట్రానిక్ కాంపొనెంట్లను కలిగి ఉండి ఒక సంపూర్ణ వ్యవస్థగా పని చేసే ఒక చిన్న 'చిప్'.

**<u>మైక్రోకంప్యూటర్లు:</u>**

జులై 1977 లో, డల్లాస్ యందు జరిగిన జాతీయ కంప్యూటర్ సదస్సులో, పర్సనల్ ఎలెక్ట్రానిక్ ట్రాన్సాక్ట్ లేదా PET గా పిలువబడే సింగిల్ హౌసింగ్ లో పూర్తిగా అమర్చబడిన ఒక మైక్రోకంప్యూటరును ప్రకటించడం ద్వారా కోమడోర్ లిమిటెడ్ కంప్యూటింగ్ ప్రపంచాన్ని ప్రారంభించింది. 1977 తర్వాతి కాలములో, రేడియో ష్యాక్ కార్పొరేషన్ TRS 80 కంప్యూటరును ప్రకటించింది.

**పర్సనల్ కంప్యూటర్ల యొక్క IBM ఫ్యామిలీ:**

1981లో, ఇంటర్నేషనల్ బిజినెస్ మెషీన్స్ (IBM), మైక్రోకంప్యూటర్ క్షేత్రంలో IBM పర్సనల్ కంప్యూటర్ల ప్రకటనతో తన మొట్టమొదటి ఉనికిని చాటింది. పర్సనల్ కంప్యూటర్ అనే పదం, ఎవరేని ఒక వ్యక్తి తనకు తాను స్వంతంగా ఒక కంప్యూటరును కలిగి ఉండవచ్చుననే అభిప్రాయానికి నాంది పలికింది. IBM PC యొక్క ఆవిర్భావముతో, కంప్యూటర్లు పెద్ద పెద్ద సంస్థల స్వంతదనము నుండి బయటి ప్రపంచములోనికి చొచ్చుకు వస్తూ ముందడుగు వేశాయి. అయినప్పటికీ, 8-bit మైక్రో ప్రాసెసరును చేపట్టడానికి బదులుగా, ఒక 16-bit మైక్రోప్రాసెసరు అయిన ఇంటెల్ 8088 ని ఎంపిక చేసుకోవడంతో IBM PC "రాత్రికి రాత్రే సాధించిన గొప్ప విజయం" అయింది. 1983లో, PC-కుటుంబానికి IBM యొక్క మొట్టమొదటి జోడింపు అయిన XT నమూనా ప్రవేశపెట్టబడింది. నమూనా వద్ద, PC మరియు XT లేదా కొత్త డెస్క్ ప్రో సైతమూ, వీటిలో ఏది మరింత ఎక్కువ కంప్యూటింగ్ వేగమును అందుకొంది? సాఫ్ట్ వేర్ విక్రేతలు తమ ఉత్పత్తుల గురించి IBM PC కి తెలియజెప్పడం ప్రారంభించినప్పుడు, అనేక మైక్రో కంప్యూటర్ తయారీదారులు దానియొక్క క్లోన్లను తయారు చేసి విక్రయించారు. ఈ క్లోన్లు IBM PC కంపాటిబుల్స్ గా పిలువబడి, IBM PC కి రూపొందించబడిన అత్యధిక లేదా అన్ని సాఫ్ట్ వేర్లతోనూ నడిచాయి.

**ఐదవ తరము కంప్యూటర్లు**

ఐదవ తరం కంప్యూటర్ల గురించి చెప్పాలంటే కొంత కష్టంగా ఉంటుంది, ఎందుకంటే, క్షేత్రం మొత్తమూ దాని శైశవ దశలో ఉంది. ఐదవ తరం కంప్యూటర్లకు అతి ప్రసిద్ధి చెందిన ఉదాహరణగా, ఆర్థర్ సి. క్లార్క్'స్ నావెల్, 2001 నుండి పనిచేసే HAL9000 ను చెప్పుకోవచ్చు: ఒక ఒడిస్సీ చోటు. వాస్తవ జీవిత ఐదవ తరం కంప్యూటర్ల కొరకు ప్రస్తుతం వీక్షించబడుతున్న పని విధులన్నింటినీ HAL నిర్వర్తించింది. కృత్రిమ మేధాశక్తితో HAL తన మానవ ఆపరేటర్లతో తగినంత బాగా సంభాషించడం, దృశ్యరూపములోని ఇన్ పుట్ ఉపయోగించడం, మరియు తన స్వంత అనుభవాల నుండి నేర్చుకోవడం వంటివి బాగా నిర్వర్తించగలిగింది.

## కంప్యూటర్ యొక్క వర్గీకరణ

**అనలాగ్ కంప్యూటర్:**

డేటాను అంకెలు, సంఖ్యలలో వ్యక్తీకరించడానికి బదులుగా ఒక సమస్యను పరిష్కరించడానికి గాను వోల్టేజ్ లు, గేర్లు తిరగడం మున్నగు వంటి కొలువదగిన పరిమాణాలచే డేటాకు ప్రాతినిధ్యం వహించే ఒక కంప్యూటర్.




**డిజిటల్ కంప్యూటర్:**


ఇది, వ్యక్తీకరించబడిన డేటా మీద మామూలుగా బైనరీ సూచికల రూపములో డిస్క్రీట్ సంకేతాలుగా పేర్కొనబడే గణితపరమైన మరియు తార్కికమైన పనుల యొక్క ఒక శ్రేణిని నిల్వ చేసుకొని విధులను నిర్వర్తించే ఒక కంప్యూటర్.



డిజిటల్ కంప్యూటర్

**హైబ్రిడ్ కంప్యూటర్:**

అనలాగ్ మరియు డిజిటల్ కంప్యూటర్ సిస్టమ్ ల సమ్మేళనముతో రూపొందిన కంప్యూటర్ సిస్టమ్ ను హైబ్రిడ్ కంప్యూటర్ అంటారు.



హైబ్రిడ్ కంప్యూటర్

## కాంపొనెంట్లు

**కంప్యూటర్ యందు రెండు కాంపొనెంట్లు ఉంటాయి:**

- హార్డ్ వేర్
- సాఫ్ట్ వేర్

**హార్డ్ వేర్:** మనము చూడగలిగినది మరియు స్పృశించగలిగినది మరియు భౌతికంగా ఉండే ఉపకరణము యొక్క రకమును హార్డ్ వేర్ ఉపకరణము అంటారు. ఉదాహరణ: మౌస్, మానిటర్, కీ బోర్డ్,CPU మొదలైనవి.

**సాఫ్ట్ వేర్:** కంప్యూటర్ మీద నడిచే ప్రోగ్రాములు లేదా మరేదైనా సరే, వాటిని సాఫ్ట్ వేర్ అంటారు. సాంకేతికంగా, సాఫ్ట్ వేర్ అనేది, కంప్యూటర్లు మరియు సంబంధిత ఉపకరణాలను నడుపుకొనుటకు ఉపయోగించు వివిధ రకాల ప్రోగ్రాముల కొరకు ఒక సాధారణ పరిభాష పదము. ఉదాహరణ: ఎం.ఎస్. ఆఫీస్ (MS Office), ట్యాలీ (Tally), కోరల్ డ్రా (Coral Draw), వి.ఎల్.సి మీడియా ప్లేయర్ (VLC Media **player**) ఏవేని ఆటలు మొదలైనవి.

**కంప్యూటర్ యందు రెండు రకాల సాఫ్ట్ వేర్ లు ఉన్నాయి:**

i. **సిస్టమ్ సాఫ్ట్ వేర్:** కంప్యూటర్ యొక్క మొత్తం వ్యవస్థను నియంత్రించే సాఫ్ట్ వేర్ యొక్క రకమును సిస్టం సాఫ్ట్ వేర్ అంటారు.

**ఆపరేటింగ్ సిస్టమ్:** ఆపరేటింగ్ సిస్టమ్ అనేది కంప్యూటర్ ప్రారంభించుటకు కావలసియున్నది మరియు హార్డ్ వేర్ మరియు వినియోగదారుకు మధ్య ఒక సంధానకర్త అయినటువంటి ఒక సిస్టమ్ సాఫ్ట్ వేర్.

**కొన్ని ఆపరేటింగ్ సిస్టమ్ లు ఈ క్రింద కనబరచిన విధంగా ఉన్నాయి:**

1. **MS విండోస్:** విండోస్ 95, 98, 2000, (Windows 95, 98, 2000), ఎక్స్.పి (XP), విస్టా(Vista), విండోస్ 7 (Windows 7). (GUI: గ్రాఫిక్ యూజర్ ఇంటర్ ఫేస్)
2. **DOS** (డిస్క్ ఆపరేటింగ్ సిస్టమ్) (**CUI:** క్యారక్టర్ యూజర్ ఇంటర్ ఫేస్)
3. **UNIX**
4. **LINUX**
5. **నావెల్ నెట్ వేర్**

ii. **అప్లికేషన్ సాఫ్ట్ వేర్:**

ఒక నిర్దిష్ట సిస్టమ్ సాఫ్ట్ వేర్ క్రింద నడిచే సాఫ్ట్ వేర్ యొక్క రకము మరియు ఒక నిర్దిష్ట రకమైన అప్లికేషన్ కొరకు ఉపయోగించబడే సాఫ్ట్ వేర్ ను అప్లికేషన్ సాఫ్ట్ వేర్ అని పిలుస్తారు. ఉదాహరణకు, అకౌంటింగ్ పనికి అవసరమైన సాఫ్ట్ వేర్ ను "ట్యాలీ" అంటాము. లేఖలు వ్రాయడం, లెక్కలు చేయడం మున్నగు వంటి దైనందిన అధికారిక పనుల కోసం ఉపయోగించే సాఫ్ట్ వేర్ MS OFFICE. డిజైనింగ్ అవసరాల కొరకు ఉపయోగించే సాఫ్ట్ వేర్ "కొరెల్ డ్రా".

## GUI మరియు CUI

- మీరు గనక అన్ని ఆపరేటింగ్ సిస్టములనూ చూసినట్లయితే, అవి రెండు ఇంటర్ ఫేస్ లను అందిస్తున్నట్లుగా మీరు గమనిస్తారు - CUI (క్యారక్టర్ యూజర్ ఇంటర్ ఫేస్) మరియు GUI (గ్రాఫికల్ యూజర్ ఇంటర్ ఫేస్).
- CUI అనగా పూర్తి రూపము, క్యారక్టర్ యూజర్ ఇంటర్ ఫేస్. అంటే దీని అర్థం, మీ కంప్యూటరుతో సంభాషించడానికి మీరు ఆదేశాలను టైపు చేయాల్సి ఉంటుందన్న మాట.
- GUI అనగా పూర్తి రూపము, గ్రాఫికల్ యూజర్ ఇంటర్ ఫేస్; అంటే దీని అర్థం, మీ కంప్యూటరుతో సంభాషించడానికి మీరు ఆదేశాలను టైపు చేయాల్సిన అవసరము లేదు; అందుకు బదులుగా మీరు సిద్దంగా ఉంచబడిన ఆదేశాల యొక్క చిహ్నాలపై మౌస్ సహాయముతో క్లిక్ చేయాల్సి ఉంటుంది.


**ముఖ్య విషయము:**

ఏ కంప్యూటర్ సిస్టముకు అయినా కనీసం ఒక సిస్టం సాఫ్ట్ వేర్ అవసరమై ఉంటుంది. ఒకటి కంటే ఎక్కువ సిస్టం సాఫ్ట్ వేర్ లు కూడా సాధ్యమే, అయితే ఒకటైనా తప్పనిసరిగా కావాల్సి ఉంటుంది. లేదంటే కంప్యూటర్ నడవదు. అయితే అప్లికేషన్ సాఫ్ట్ వేర్ కు అటువంటి ప్రాతిపదిక ఏదీ లేదు. ఏ అప్లికేషన్ సాఫ్ట్ వేర్ లేకుండానే ఒక కంప్యూటర్ నడవగలుగుతుంది. కాబట్టి, ఈ సిద్ధాంతము ఆధారంగా, సిస్టమ్ మరియు అప్లికేషన్ సాఫ్ట్ వేర్ మధ్య సంబంధము, రైలు మరియు రైలు పట్టాల మధ్య ఉన్న సంబంధము వంటిదని మనం చెప్పవచ్చు. రైలు పట్టాలు సిస్టం సాఫ్ట్ వేర్ లాగా, రైలు అప్లికేషన్ సాఫ్ట్ వేర్ లాగా పని చేస్తాయి. పట్టాలు ఉంటేనే రైలు నడుస్తుంది, లేకపోతే నడవదు.

**బూటింగ్:**

బూటింగ్ అనేది, కంప్యూటర్ ఉపయోగించు వ్యక్తికి పని చేసుకోగల పరిస్థితిని కల్పించేందుకు ప్రోగ్రాములు అన్నీ (ఆపరేటింగ్ సిస్టముతో సహా) RAM (కంప్యూటర్ ఆన్ లో ఉన్నప్పుడు దానిని ఉపయోగించు వ్యక్తి పని చేసుకోగల రాండం యాక్సెస్ మెమొరీ), లోనికి వచ్చే ఒక ప్రక్రియ. పెరిఫరల్ దిశ కూడా బూటింగ్ లో ఒక భాగము. ఇందులో, కంప్యూటర్ తో అన్ని ఉపకరణాలూ అనుసంధానమై ఉన్నాయా అని సిస్టమ్ పరిశీలిస్తుంది.

బూటింగ్ ప్రక్రియ జరిగిన తర్వాత, ఉపయోగించు వ్యక్తి ఏ పనినైనా ప్రారంభించుటకు ఉపయోగపడే మొదటి తెరను డెస్క్ టాప్ అంటారు. డెస్క్ టాప్ యొక్క అడుగున ఉండే బార్ ను టాస్క్ బార్ అంటారు. ఇందులో ఎడమ చేతి వైపున స్టార్ట్ బటన్, మరియు కుడి చేతి వైపున గడియారం ఉంటాయి.




## సారాంశము

- కంప్యూటర్ వల్ల ప్రయోజనాలు, వేగము, ఖచ్చితత్వము, జాగరూకత, ప్రజ్ఞాసామర్థ్యము మొదలైనవి.
- కంప్యూటర్ యందు రెండు కాంపొనెంట్లు ఉంటాయి. ఒకటి హార్డ్ వేర్ మరొకటి సాఫ్ట్ వేర్
- ఆపరేటింగ్ సిస్టమ్ అనేది కంప్యూటర్ ప్రారంభించుటకు కావలసియున్నది మరియు హార్డ్ వేర్ మరియు వినియోగదారుకు మధ్య ఒక సంధానకర్త అయినటువంటి ఒక సిస్టమ్ సాఫ్ట్ వేర్.

## అప్పగించిన పని

1. కంప్యూటర్ అనగానేమి?
2. కంప్యూటర్ యొక్క ప్రయోజనాలు ఏవి?
3. సిస్టమ్ మరియు అప్లికేష సాఫ్ట్ వేర్ మధ్యగల వ్యత్యాసము ఏమిటి?
4. సిస్టమ్ ఫోల్డర్లు అనగా మీ దృష్టిలో అర్థము ఏమిటి?
5. GUI మరియు CUI మధ్య వ్యత్యాసము ఏమిటి?
6. బూటింగ్ అనగానేమి?
7. అన్ని తరాల కంప్యూటర్లకు కనీసం రెండు ఉదాహరణలు ఇవ్వండి.
8. కంప్యూటర్ యొక్క వివిధ రకాల లక్షణాలను వివరించండి.

9. కంప్యూటర్ లో ఉండే స్టోరేజ్ ఉపకరణము ఏది?

10. వించెస్టర్ డిస్క్ అనగా ఏమి?

11. కంప్యూటర్ యొక్క ప్రాథమిక పనుల గురించి క్లుప్తంగా వివరించండి.

12. ఒక్కో తరము యొక్క కంప్యూటర్ యొక్క లక్షణాలను వివరించండి.

13. మైక్రో కంప్యూటర్ అనగా ఏమి? దానియొక్క ప్రయోజనాలు మరియు అసౌకర్యాల గురించి వ్రాయండి.

14. సూపర్ కంప్యూటర్ అనగా ఏమి? దానియొక్క ప్రయోజనాలు మరియు అసౌకర్యాల గురించి వ్రాయండి.

# అధ్యాయము 2

## విండోస్ ఎక్స్.పి (Windows XP)

**ఉద్దేశ్యము:**

- విండోస్ ఎక్స్.పి (Windows XP)
- ఫీచర్లు
- నోట్ ప్యాడ్
- వర్డ్ ప్యాడ్

ఆపరేటింగ్ సిస్టం యొక్క విండోస్ NT కుటుంబము యొక్క అధునాతన వెర్షన్ విండోస్ ఎక్స్.పి (Windows XP). వ్యాపార వినియోగదారుల కోసం విండోస్ XP మరియు వినియోగదారులు లేదా గృహ వినియోగదారుల కోసం విండోస్ XP హోమ్ రూపొందించబడ్డాయి.

## విండోస్ XP (Windows XP) యొక్క విశేషాంశాలు

**కొన్ని విశేషతలు ఈ క్రింద చర్చించబడ్డాయి:**

**సులువైన ఇన్ స్టలేషన్ మరియు అప్ డేటింగ్:**

సులువుగా ఇన్ స్టలేషన్ చేయడానికి మరియు ఎప్పటికప్పుడు అప్ డేట్ గా ఉంచడానికి విండోస్ XP అనేక విశేషతలతో కూడి ఉంటుంది. వీటిలో, డైనమిక్ అప్ డేట్, మరియు విండోస్ అప్ డేట్; ఫైల్స్ మరియు సెట్టింగ్ బదిలీ విజార్డ్; వైవిధ్యమైన పనుల కోసం మరో విజార్డ్; డివైడ్ డ్రైవర్స్ యొక్క విస్తృత ఎంపికలు; బహుళార్థ విధులను నిర్వర్తించే ఉపకరణాల సులువైన ఇన్ స్టలేషన్; మరియు విండోస్ 98 మరియు విండోస్ మి కొరకు సమర్ధవంతమైన అన్-ఇన్ స్టాల్ చర్యలు చేరి ఉంటాయి.

**డైనమిక్ అప్ డేట్ మరియు విండోస్ అప్ డేట్:**

మీరు విండోస్ XP ని ఇన్ స్టాల్ చేయబోయేటప్పుడు, మీరు గమనించే కొత్త ఫీచర్లలో ఒకటి డైనమిక్ అప్ డేట్. డౌన్ లోడింగ్ చేసుకొనే సమయములో ఇది మీకు ఇన్ స్టాల్ చేసుకోవడానికి అధునాతన ప్యాచ్ లు, ప్యాకేజీలను అందిస్తుంది, మరియు మీ విండోస్ XP యొక్క కాపీ అత్యాధునికంగా ఉండేలా వాటిని స్థిరపరచి ఇన్ స్టాల్ చేస్తుంది.

**సులువుగా చేయడానికి మరిన్ని విజార్డ్ లు:**

నెట్వర్క్ బదిలీ విజార్డ్ కు స్వాగతం. ఇది విండోస్ నెట్వర్క్ మరియు ఇంటర్నెట్ కనెక్షన్ షేరింగ్ యొక్క సమర్ధవంతమైన కాన్ఫిగరేషన్ ను అందిస్తుంది, మరియు రెండు హార్డ్ వేర్ విజార్డ్ లు, ఆడ్ హార్డ్ వేర్ విజార్డ్ మరియు ఫౌండ్ హార్డ్ వేర్ విజార్డ్ లను అందిస్తుంది.

**మరిన్ని డివైజ్ డ్రైవర్లు:**

మరిన్ని డివైజ్ డ్రైవర్ల కారణంగా, విండోస్ యొక్క ఇతర వెర్షన్ల (విండోస్ 98, విండోస్ Me లేదా విండోస్ 2000) కంటే మెరుగైన అవకాశాలు ఉంటాయి. మీరు కొత్త డివైజ్ ని ప్లగ్ చేసినప్పుడు విండోస్ XP ఆటోమేటిక్ గా డ్రైవర్ ను లోడ్ చేసి అది సరిగ్గా పని చేసేలా చేస్తుంది. లేదంటే, మరిన్ని ప్రయోజనాల కోసం మీరు ఈ డివైజ్ లను వాటితో పాటుగా వచ్చిన సరియగు డ్రైవ్ యొక్క సహాయముతో ఇన్ స్టాల్ చేసుకోవచ్చు.

**ఫైల్స్ మరియు సెట్టింగ్స్ బదిలీ విజార్డ్:**

ఫైల్స్ అండ్ సెట్టింగ్ విజార్డ్, ఫైళ్ళను బదిలీ చేసే మార్గమును అందిస్తుంది మరియు ఒక కంప్యూటర్ నుండి మరొక కంప్యూటరుకు లేదా విండోస్ యొక్క ఒక ఇన్ స్టలేషన్ నుండి అదే కంప్యూటర్ లోని మరొక ఇన్ స్టలేషన్ కు సెట్టింగ్ ను అందిస్తుంది. అయితే, మీరు కొత్త కంప్యూటర్ మీద మొత్తం ప్రోగ్రామునూ ఇంకా రీ-ఇన్ స్టాల్ చేయాల్సి ఉంటుంది.

**విండోస్ 98 మరియు విండోస్ ME కి తిరిగి వెనక్కి సమర్ధవంతమైన అన్-ఇన్ స్టాల్:**

మీరు ఇదివరలో ఇన్ స్టాల్ చేసియున్న విండోస్ 98, విండోస్ 98 రెండో ఎడిషన్, మరియు విండోస్ ME కి విండోస్ XP నుండి తిరిగి వాపసు వెళ్ళేలా చేసుకోవడానికై విండోస్ XP ఒక సమర్ధవంతమైన అన్-ఇన్ స్టాల్ ఫీచర్లతో కూడిన ఒక గొప్ప ఫీచరును కలిగియుంది. అయితే,విండోస్ NT మరియు విండోస్ 2000 నుండి మీరు తిరిగి వాపసు వెళ్ళలేరు.

**మళ్ళీ డిజైన చేయబడిన స్టార్ట్ మెనూ:**

మళ్ళీ డిజైన్ చేయబడియున్న విండోస్ XP స్పోర్ట్స్ అనే ఒక స్టార్ట్ మెనూ, ఉపయోగించడానికి సులువుగానూ మరియు శీఘ్రంగానూ ఉంటుంది. విండోస్ XP కోసం డిజైన్ చేయబడి అప్పటికే ఉన్న డిఫాల్ట్ "స్టార్ట్ మెనూ ",విండోస్ 9x యొక్క ఇతర వెర్షన్లలో కంటే చూడడానికి భిన్నంగా ఉంటుంది.

**ఐ క్యాండీ:**

మీ చిత్రాలను ఒక స్క్రీన్ సేవర్ స్లైడ్ షో గా నిర్వచించేందుకు విండోస్ XP ఒక ఫీచరును కలిగియుంది. ఇది ఐ క్యాండీ యొక్క ప్రధాన ఉదాహరణ, మరియు మీ కంప్యూటర్ యొక్క హార్డ్ వేర్ గనక వేడిగా ఉండడానికి బదులు చల్లబడి ఉంటే, మీరు ఆమోదించదగని పనితీరు అపరాధము అయిన ఐ క్యాండీని ఖచ్చితంగా చూడవచ్చు.

**టాస్క్ బార్ మార్పులు మరియు పెంపుదలలు:**

విండోస్ XP లో టాస్క్ బార్ పైన అనేకమైన వివిధ ఆప్షన్లు ఉన్నాయి. అయితే మీరు టాస్క్ బార్ ప్రవర్తనను విండోస్ యొక్క మునుపటి వెర్షన్లలో పని చేసిన విధంగా వెనక్కి మార్చుకోవచ్చు.

**విండోస్ మీడియా ప్లేయర్ వెర్షన్ 8:**

విండోస్ మీడియా ప్లేయర్ అనేది, WMA ఫైల్స్ మరియు MP3 ఫైల్స్ వంటి డిజిటల్ ఆడియో ఫైల్స్ ను ప్లే చేయుటకు మరియు నిర్వహించుట కొరకై వీడియో మరియు DVD ప్లేయర్, CD ప్లేయర్, ఒక ఇంటర్నెట్ రేడియో ట్యూనర్ మరియు జ్యూక్ బాక్స్ ల యొక్క ఒక సమ్మేళనము. విండోస్ 98 లో సక్రమంగా నడవని DAT ఫైల్స్ అన్నింటినీ విండోస్ XP వేదిక మీద అతి సులువుగా నడపవచ్చు. విండోస్ 98 లోని మునుపటి వెర్షన్ మీద విండోస్ మీడియా ప్లేయర్ ఒక భారీ మెరుగుదల.

**విండోస్ మూవీ మేకర్:**

వీడియోను క్యాప్చర్ చేయడానికి, వీడియో మరియు ఆడియోను ఎడిట్ చేయడానికి, విండోస్ మీడియా ఫార్మాట్ లో క్రొత్త వీడియో ఫైల్స్ ను సృష్టించడానికి కూడా ఈ ప్యాకేజీలు ఉపకరిస్తాయి.

**CD బర్నింగ్:**

CD బర్నింగ్ సామర్థ్యాలు విండోస్ XP యందు అంతర్నిర్మితమై ఉంటాయి. విండోస్ ఎక్స్ ప్లోరర్ నుండి మీరు ఒక CD రూపమును సృష్టించవచ్చు మరియు విండోస్ మీడియా ప్లేయరు నుండి కూడా సృష్టించుకోవచ్చు.

**కంప్రెస్డ్ ఫోల్డర్లు:**

కంప్రెస్ చేయబడిన ఫైళ్ళు మరియు ఫోల్డర్లు విండోస్ XP యందు అంతర్నిర్మితమై ఉంటాయి. జిప్ చేయడానికి మీకు ఏ సాఫ్ట్ వేర్ అవసరము లేదు. విండోస్ XP యందు డిఫాల్ట్ గానే WinZip 7 ఉంది.

**మరింత ఉపయోగకరమైన విన్కీ:- విన్కీ? అది ఏమిటి? ఇది కీ బోర్డుపై గల విండోస్ కీ - విండోస్ లోగోతో ఉండే కీ. ఇది Alt+Ctrl కీ లకు ప్రక్కన ఉంటుంది.**

**కొన్ని విన్కీ సమ్మేళనాలు ఇవి:**

| | |
|---|---|
| Winkey + Break | సిస్టమ్ ధర్మాలను ప్రదర్శిస్తుంది |
| Winkey + Tab | టాస్క్ బార్ లోని తర్వాతి బటన్ కు కంట్రోల్ ను కదిలిస్తుంది. |
| Winkey + B | ఫోకస్ ను నోటిఫికేషన్ ఏరియాకు కదిలిస్తుంది. |
| Winkey + D | డెస్క్ టాప్ ను చూపిస్తుంది. |
| Winkey + E | మై కంప్యూటర్ ను చూపించే ఎక్స్ ప్లోరర్ విండోను ఓపన్ చేస్తుంది. |
| Winkey + F | శోధన ఫలితము విండోను ఓపన్ చేస్తుంది, సర్చ్ కంపానియన్ ను యాక్టివేట్ చేస్తుంది. |
| Winkey + F1 | సహాయము మరియు మద్దతు |
| Winkey + R | రన్ డైలాగ్ బాక్సును ప్రదర్శిస్తుంది. |
| Winkey + U | యుటిలిటీ మేనేజరును ప్రదర్శిస్తుంది |
| Winkey + L | కంప్యూటరును లాక్ చేస్తుంది. |

**ఇంటర్నెట్ ఎక్స్ ప్లోరర్ యొక్క కొత్త వెర్షన్:**

విండోస్ XP యందు ఇంటర్నెట్ ఎక్స్ ప్లోరర్ వెర్షన్ 6 చేర్చబడి ఉంది. వెర్షన్ 6 తో పోల్చి చూస్తే, కొత్త మీడియా బార్, ఇంటర్నెట్ లో నేరుగా స్ట్రీమింగ్ ఆడియోను వినడాన్ని సులువు చేస్తుంది. ఇంటర్నెట్ ఎక్స్ ప్లోరర్ 6 మాక్రోమీడియా ఫ్లాష్ మరియు షాక్ వేవ్ యానిమేషన్ల కొరకు అంతర్నిర్మిత మద్దతును మరియు లెవెల్ **1** స్టైల్ షీట్స్ వరుసక్రమం కొరకు సపోర్టును కలిగియుంది. అదనపు సాఫ్ట్ వేర్ అవసరము లేకుండానే మరిన్ని యానిమేషన్లను ప్లే చేయగలగడమనేది నికరమైన ఫలితము.


**MSN ఎక్స్ ప్లోరర్:** విండోస్ XP లోనే MSN ఎక్స్ ప్లోరర్ చేరి ఉంది. మీక గనక ఒక ISP లేకపోయినట్లయితే, మీరు ఇంటర్నెట్ కు కనక్ట్ చేసుకోవలసి రావచ్చు.

**గ్రాఫికల్ యూజర్ ఇంటర్ ఫేస్ (GUI)**

ఇటీవలి రోజుల్లో, ప్రతి చోటా మనము వంటి హోర్డింగులు, బ్యానర్లు, పార్కింగ్ సూచనలు, ట్రాఫిక్ సిగ్నల్స్ మున్నగు వాటి యొక్క బొమ్మల దృశ్య రూపములను చూస్తున్నాము. బొమ్మల రూపములోని ప్రాతినిధ్యాలు భాషతో సంబంధము లేని స్వతంత్ర రూపాలు కాబట్టి ఇది సాధ్యము. తద్వారా ఎటువంటి వ్యక్తి అయినా అరొక వ్యక్తి ప్రమేయము అవసరము లేకుండానే విషయాన్ని చాలా సులువుగా మరియు త్వరగా అర్థము చేసుకోవచ్చు. ఈ గ్రాఫికల్ ప్రాతినిధ్యము యొక్క ప్రయోజనమును సాఫ్ట్ వేర్ రూపకర్తలు, వినియోగదారుకు సాఫ్ట్ వేర్ లేదా ఫైల్ లేదా ఫోల్డరు మరింత బాగా అర్థమయ్యేలా చేయుటకు దీనిని ఎంచుకొన్నారు. ప్రస్తుతం ఈ ప్రయోజనం ఆధారంగానే దాదాపుగా మొత్తం సాఫ్ట్ వేర్ రూపొందించబడింది. ఉపయోగించు వారికి ఇది వినియోగ మిత్ర వాతావరణాన్ని కలిగిస్తుంది, మరియు అత్యధిక వినియోగదారులు దీని కోసమే వెళుతున్నారు. ఈ ఫీచరునే గ్రాఫికల్ యూజర్ ఇంటర్ ఫేస్ (GUI) అంటారు. విండోస్ యొక్క వివిధ వెర్షన్లు, ఓపన్ సర్వర్ UNIX, OS/2, నావెల్ ఆపరేటింగ్ సిస్టం (NOS) వెర్షన్ 4.1 మున్నగు వాటి లాగా GUI ఫీచరును సపోర్టు చేసే కొన్ని సాధారణ ఆపరేటింగ్ సిస్టములు ఉన్నాయి.

**బహుళ పనులు చేయుట (మల్టీ టాస్కింగ్)**

మల్టీటాస్కింగ్ అనగా ఒకే సమయములో వివిధ పనులను నిర్వర్తించడం అని అర్థము. విండోస్ XP లో, మీరు అనేక సాఫ్ట్ వేర్లను మరియు ఒకటి కంటే ఎక్కువ డాక్యుమెంట్లనూ అదే లేదా విభిన్న సాఫ్ట్ వేర్ లో ఒకే సమయములో ఓపన్ చేయగలుగుతారు. టాస్క్ బార్ ఉపయోగించి లేదా Alt + Tab కీలను కలిసి ఉపయోగించి ఒక డాక్యుమెంట్/సాఫ్ట్ వేర్ నుండి మరో డాక్యుమెంట్/సాఫ్ట్ వేర్ కు మీరు సులువుగా కదలగలుగుతారు. ఓపన్ చేయగల సాఫ్ట్ వేర్ల/డాక్యుమెంట్ల సంఖ్య, మెమొరీ (RAM) యొక్క సామర్థ్యముపై ఆధారపడి ఉంటుంది. ఈ ఫీచరునే మల్టీ టాస్కింగ్ అంటారు.




**అనుసంధానము చేయుట**

ఈ ఫీచరు ద్వారా మీరు రెండు ఫైళ్ళ మధ్య సంబంధాన్ని సృష్టించగలుగుతారు, తద్వారా మీరు సోర్స్ ఫైలు లోపల దేనినైనా మార్చినప్పుడు, టార్గెట్ ఫైలు ప్రభావితమవుతుంది మరియు అదే విధంగా టార్గెట్ ఏరియా మీద డబుల్ క్లిక్ చేయడం ద్వారా సోర్స్ ఫైలును నేరుగా యాక్సెస్ చేసుకొని సోర్స్ విషయము లోపల మీరు ఎటువంటి మార్పులనైనా చేయగలుగుతారు. సోర్స్ ఫైలు ఓపన్ అవుతుంది; మీరు చేసే ఏ మార్పులనైనా ఒరిజినల్ సోర్స్ ఫైలు క్రింద సేవ్ చేయాల్సి ఉంటుంది, దాని యొక్క ప్రభావము టార్గెట్ ఫైలులో సైతమూ ఏ మాత్రమూ తేడా లేకుండా వస్తుంది.

**ఎంబెడ్డింగ్**

వర్డ్ సలహా ప్రకారము, ఈ ఫీచరును ఉపయోగించి మీరు టెక్స్ట్ డాక్యుమెంట్ లోపలనే వస్తువు యొక్క ఒక కాపీని పొందవచ్చు. అయితే, ఒరిజినల్ సోర్స్ ఫైలుతో దానికి ఎటువంటి సంబంధమూ ఉండబోదు. అలా, సోర్స్ ఫైలు లోపల మీరు దేనినైనా మార్చినప్పుడు, టార్గెట్ ఫైలులో కచ్చితంగా అదే ప్రతిఫలించదు.

**ప్లగ్ 'n' ప్లే**


ఈ ఫీచరు, విండోస్ XP యొక్క డ్రైవ్ జాబితా నుండి తగిన ఉపకరణమును సరఫరా చేయడం ద్వారా ఏదేని కొత్త హార్డ్ వేర్ ఉపకరణమును యాక్టివేట్ చేయడానికి సహాయపడుతుంది. ఒకవేళ సంబంధిత డివైజ్ డ్రైవర్ గనక విండోస్ XP లోపల లభ్యతలో లేని పక్షములో, డివైజ్ ను నడపడానికి సంబంధిత డివైజ్ డ్రైవరును అందజేయవలసిందిగా ఆపరేటింగ్ సిస్టం తనకు తానుగా సకాలములో సందేశమును ఇస్తుంది. విండోస్ XP యొక్క ఈ విశిష్ట ప్రక్రియను ప్లగ్ 'n' ప్లే అని అంటారు. ఈ ప్రక్రియను నడపడానికై, హార్డ్ వేర్ కాంపొనెంటును జతచేసి PC ని ఆన్ చేయండి. వెంటనే ఆపరేటింగ్ సిస్టం, కొత్తగా జతపరచిన దానిని ప్లగ్ 'n'ప్లే ప్రోగ్రాము ద్వారా చెక్ చేస్తుంది. హార్డ్ వేర్ ను నడపడానికి ఒకవేళ విండోస్ XP గనక డివైజ్ డ్రైవరును అందించలేని పరిస్థితిలో ఉన్నట్లయితే, మీరు ఉపకరణమును కొనుగోలు చేసిన సమయములో విక్రేతచే అందజేయబడిన డివైజ్ డ్రైవరును CD లేదా ఫ్లాపీని ఉపయోగించి బయటి నుండి అందించవలసి ఉంటుంది. ఒకవేళ మీ PC పనిచేస్తున్న స్థితిలో ఉంటే, దానికి మీరు ఏ కొత్త డివైజ్ ను అయినా తగిలించవచ్చు, లేదా ప్రస్తుతమున్న ఏ ఉపకరణముతో నయినా మార్పిడి చేయవచ్చు. అలా తగిలించిన తర్వాత, వెంటనే ప్లగ్ 'n' ప్లే ఫీచరు స్టార్ట్ అవుతుంది. అయితే ఈ రకమైన అటాచ్ మెంట్ మీ కంప్యూటరుకు ఎక్కువ హానికరము కావచ్చు. కంప్యూటర్ యొక్క ఏ భాగము అయినా చెడిపోవచ్చు. అందుకే ఈ తరహా అటాచ్ మెంట్ ను నివారించుకోవడం మంచిది.

విషయపరమైన మరియు డిజైనింగ్ ఆవశ్యకత కొరకు విండోస్ మనకు ఈ క్రింది అప్లికేషన్లను ఇస్తుంది:

1. నోట్ ప్యాడ్ (సులువుగా వ్రాసుకొనేందుకు ఉపయోగించేది)
2. వర్డ్ ప్యాడ్ (స్వల్ప డాక్యుమెంటు కొరకు ఉపయోగించేది)
3. పెయింట్ (రంగులు వేయుటకు ఉపయోగించేది)


## నోట్ ప్యాడ్

నోట్ ప్యాడ్ అనేది విండోస్ XP యొక్క డిఫాల్ట్ వర్డ్ ప్రాసెసర్. విండోస్ XP యొక్క ఇన్ స్టలేషన్ పూర్తయిన తర్వాత సాఫ్ట్ వేర్ అందుబాటులో ఉంటుంది. టెక్స్టును ఉంచుకోవడానికి నోట్ ప్యాడ్ ను ఉపయోగిస్తారు, అయితే ఏదేని అధునాతన టెక్స్ట్ ఫార్మాటింగ్ కు ఇది సపోర్టు చేయదు. నోట్ ప్యాడ్ ద్వారా ఉత్పన్నమైన ఫైళ్ళను ప్రధానంగా టెక్స్ట్ ఫైల్స్ అంటారు. నోట్ ప్యాడ్ ఫైలు యొక్క డిఫాల్ట్ విస్తరణ రూపము TXT. నోట్ ప్యాడ్ ఓపన్ చేయడానికై, Start menu > Programs > Accessories > Notepad కు వెళ్ళండి. ఈ క్రింది విండో ప్రత్యక్షమవుతుంది:



ఈ విండో యందు టైటిల్ బార్, మెనూ బార్, స్క్రోల్ బార్స్, మరియు టెక్స్ట్ ఉంచుకొనే చోటు ఉంటాయి. టెక్స్ట్ ఫార్మాట్ చేయడానికై Edit menu > Set Font option ను ఎంచుకోండి. ఇక్కడ, మీరు ఫాంట్ ఫేస్, ఫాంట్ సైజు మరియు ఫాంట్ శైలిని మాత్రమే మార్చగలుగుతారు, నోట్ ప్యాడ్ యందు టెక్స్ట్ ర్యాపింగ్ యొక్క సిద్ధాంతము లేదు కాబట్టి, అది ఏదేని రూలరును సపోర్టు చేయదు. ఒక కొత్త లైను నుండి మీరు ఏదైనా విషయాన్ని వ్రాయాలనుకుంటే, మీరు ఎంటర్ కీ ని నొక్కవలసి ఉంటుంది.

ఫైలును సేవ్ చెయ్యడానికి, File>Save> కు వెళ్ళి ఫైలుకు పేరు ఇచ్చి>సేవ్ చెయ్యండి.





**నోట్ ప్యాడ్ యొక్క ప్రయోజనాలు**

ఒకవేళ మీ కంప్యూటరులో గనక Ms-ఆఫీస్ ను ఇన్ స్టాల్ చెయ్యకుండా ఉండి, మీరు కొంత ముఖ్యమైన విషయమును భవిష్యత్ సూచిక కొరకు ఉంచుకోవాలని అనుకొన్న పక్షములో, అందుకు మీరు నోట్ ప్యాడ్ ను ఉపయోగించుకోవచ్చు. ఈ రకము ఫైలును MS-DOS నుండి కూడా ఓపన్ చేసుకోవచ్చు మరియు ఫైలు లోపల నేరుగా ఏవేని మార్పులను చేసుకోవచ్చు.

## వర్డ్ ప్యాడ్

తక్కువ నిడివి గల డాక్యుమెంట్లకు వర్డ్ ప్యాడ్ అనేది టెక్స్ట్ ఎడిటర్. ఇది విండోస్ యొక్క డిఫాల్ట్ వర్డ్ ప్రాసెసర్. విండోస్ XP యొక్క ఇన్ స్టలేషన్ పూర్తయిన తర్వాత సాఫ్ట్ వేర్ అందుబాటులో ఉంటుంది. ఒక డాక్యుమెంటు లోపల టెక్స్ట్ విషయమును ఉంచుటకు మామూలుగా దీనిని ఉపయోగిస్తారు. ఇందులో మార్పులు చేర్పులు, ఫార్మాటింగ్ మరియు టెక్స్ట్ ను ప్రింటింగ్ చేయడం కూడా సాధ్యము. వర్డ్ ప్యాడ్ ఫైలు యొక్క విస్తరణ రూపము WRI. వర్డ్ ప్యాడ్ ఓపన్ చేయడానికై, Start menu > Programs > Accessories > WordPad కు వెళ్ళండి. ఈ క్రింది విండో ప్రత్యక్షమవుతుంది:



**వర్డ్ ప్యాడ్ యొక్క కాంపొనెంట్లు**

1. టైటిల్ బార్ (Title Bar)
2. మెనూ బార్ (Menu Bar)
3. స్టాండర్డ్ బార్ (Standard Toolbar)
4. ఫార్మాటింగ్ బార్ (Formatting Toolbar)
5. రూలర్ (Ruler)
6. డాక్యుమెంట్ ఏరియా (Document Area)
7. స్టేటస్ బార్ (Status Bar)

**వర్డ్ ప్యాడ్ తో పని చేయుట**

వర్డ్ ప్యాడ్ ను లోడింగ్ చేసిన తర్వాత, మీకు ఒక ఖాళీ డాక్యుమెంటు వస్తుంది. డాక్యుమెంట్ ఏరియా మొదలయ్యే చోట బ్లింక్ అవుతున్న ఒక వర్టికల్ మీకు కనిపిస్తుంది. దానిని కర్సర్ అంటారు. టెక్స్ట్ జొప్పించవలసియున్న ప్రస్తుత చోటును అది సూచిస్తుంది. కీబోర్డు నుండి టైపు చేయడం ద్వారా ఇక్కడ మీరు టెక్స్ట్ ను జొప్పించవచ్చు. ఏదేని టెక్స్ట్ విషయమును ఫార్మాట్ చేయడానికై, మౌస్ ను లాగడం ద్వారా విషయమును ఎంపిక చేసి, తర్వాత ఫార్మాటింగ్ టూల్ బార్ ను పొందండి లేదా ఫార్మాట్ మెనూకు వెళ్ళండి. మెనూ ఆప్షన్లలో ఎక్కువ భాగం పెయింట్ లో చెప్పబడిన విధంగానే ఉంటాయి. అయితే కొన్ని కొత్త మెనూలను ప్రవేశపెట్టడం జరిగింది, అవి ఇన్సర్ట్ మరియు ఫార్మాట్ మెనూ లు.

## సారాంశము

- CD బర్నింగ్ సామర్థ్యాలు విండోస్ XP యందు అంతర్నిర్మితమై ఉంటాయి. మీరు ఒక CD రూపము యొక్క విండోస్ ఎక్స్ ప్లోరర్ ను సృష్టించవచ్చు మరియు విండోస్ మీడియా ప్లేయరు రూపమును కూడా సృష్టించుకోవచ్చు.
- ఈ ఫీచరు, విండోస్ XP యొక్క డ్రైవ్ జాబితా నుండి తగిన ఉపకరణమును సరఫరా చేయడం ద్వారా ఏదేని కొత్త హార్డ్ వేర్ ఉపకరణమును యాక్టివేట్ చేయడానికి సహాయపడుతుంది. ఒకవేళ సంబంధిత డివైజ్ డ్రైవర్ గనక విండోస్ XP లోపల లభ్యతలో లేని పక్షములో, డివైజ్ ను నడపడానికి సంబంధిత డివైజ్ డ్రైవరును అందజేయవలసిందిగా ఆపరేటింగ్ సిస్టం తనకు తానుగా సకాలములో సందేశమును ఇస్తుంది.
- నోట్ ప్యాడ్ యొక్క విస్తరణ .txt మరియు వర్డ్ ప్యాడ్ యొక్క విస్తరణ .wri.

## అప్పగించిన పని

1. ఈ క్రింది ప్రశ్నలకు జవాబులివ్వండి:

**i)** Windows XP అనగానేమి?

**ii)** మల్టీటాస్కింగ్ అంటే మీకు తెలిసినది ఏమిటి?

**iii)** ఎంబెడ్డింగ్ అంటే మీకు తెలిసినది ఏమిటి?

**iv)** లింకింగ్ (అనుసంధానం) అంటే మీకు తెలిసినది ఏమిటి?

**v)** Plug N Play అంటే మీకు తెలిసినది ఏమిటి?

2. నోట్ ప్యాడ్ లేదా వర్డ్ ప్యాడ్ ను ఓపన్ చేసి ఈ క్రింది వాటిని టైపు చేయండి (కనీసం మూడు మార్లు) మరియు ఫైలును మీ పేరుతో సేవ్ చేయండి:

QWERTY U I O P A S D F G H J K L Z X C V B N M
Q w e r t y u I o p a s d f g h j k l z x c v b n m
A b C d E f G h I j K l M n O p Q r S t U v W x Y z
1234567890
123 456 789 / * - . + (using numeric keyboard)
@ ! ~ # $ % ^ & * ( ) - = _ + / . , ' ; \ [ ] ? >< " : | { }

**3.** Windows XP అనేది ఏ రకము ఆపరేటింగ్ సిస్టము?

**4.** WIN XP లో ఫైళ్ళను మీరు శాశ్వతంగా ఎలా డిలిట్ చేస్తారు?

**5.** డెస్క్ టాప్ యందు ఉండే కాంపొనెంట్లు ఏవేవి?

**6.** మనము ఐకాన్ (చిహ్నము) ను ఎందుకు ఉపయోగిస్తాము?

**7.** షార్ట్ కట్ యొక్క పని ఏమి?

**8.** రీసైకిల్ బిన్ చేసే పని గురించి వ్రాయండి.

**9.** వివిధ రకాల శోధన (సర్చ్) పద్ధతిని వివరించండి.

**10.** వివిధ రకాల వీక్షణలను కనబరచండి.

# అధ్యాయము 3

## విండోస్ ఎక్స్.పి

**ఉద్దేశ్యము:**


- MS పెయింట్


## MS పెయింట్

Ms-పెయింట్, బొమ్మలు/వస్తువులను పెయింట్ చేయడంలో యూజరుకు సహాయపడుతుంది. పెయింట్ ను ఉపయోగించి మీరు బొమ్మలను సృష్టించవచ్చు, సవరించవచ్చు, మరియు చూడవచ్చు. మీరు తయారు చేసిన మరొక డాక్యుమెంటులో మీరు ఒక పెయింట్ చిత్రాన్ని పేస్ట్ చేయవచ్చు, లేదా దానిని మీ డెస్క్ టాప్ బ్యాక్ గ్రౌండ్ గా ఉపయోగించుకోవచ్చు. స్కాన్ చేయబడిన ఫోటోలను చూడడానికి మరియు దిద్దడానికి కూడా మీరు పెయింట్ ను ఉపయోగించుకోవచ్చు.

**పెయింట్ చేయడం ప్రారంభించండి**

స్టార్ట్ మెనూ>ఆల్ ప్రోగ్రామ్స్ > యాక్సెసరీస్ >పెయింట్, అనే పెయింట్ విండో ప్రత్యక్షమవుతుంది.






**టూల్ బాక్సు యొక్క సాధనాలు**

**ఫ్రీ-ఫార్మ్ సెలెక్షన్** 

ఒక బొమ్మ యొక్క సమంగా లేని భాగమును ఎంచుకోవడానికై, ఈ టూల్ ను యాక్టివేట్ చేసి ఆ స్థలము చుట్టోఓ పాయింటరును లాగండి.  బాక్సు యొక్క బయట క్లిక్ చేయడం ద్వారా మీరు ఎంపిక చేసిన బాక్సును తొలగించవచ్చు.

**సెలెక్షన్** 

ఒక బొమ్మ యొక్క సమంగా ఉన్న భాగమును సెలెక్ట్ చేయడానికై, ఈ టూల్ ను ఉపయోగించండి.  డ్రాయింగ్ చేయాల్సిన చోటును సెలెక్ట్ చేయడానికై, టూల్ ను సెలెక్ట్ చేసి ఐ మూలగా లాగండి.

**ఎరేజర్/కలర్ ఎరేజర్** 

డ్రాయింగ్ చేసిన ఒక భాగమును చెరిపివేయడానికై ఎరేజర్ టూల్ వాడండి.  టూల్ బాక్స్ యొక్క అడుగున, ఎరేజరు ఆకారముపై క్లిక్ చేయండి.  మీరు చెరిపివేయాలనుకుంటున్న చోటు మీదుగా పాయింటరును లాగండి.  సెలెక్ట్ చేయబడిన బ్యాక్ గ్రౌండ్ రంగు, ఎరేజరు వెనుక అది వదిలివేసే రంగును చూపుతుంది.  కలర్ బాక్స్ లోని మరొక రంగుపై కుడి క్లిక్ చేయడం ద్వారా మీరు బ్యాక్ గ్రౌండ్ రంగును మార్చవచ్చు.  ముందు గల రంగును మీరు చెరిపివేయాలనుకుంటున్న రంగుకు మార్చి, మరియు బ్యాక్ గ్రౌండ్ రంగుకు మీరు కావాలనుకుంటున్న రంగుతో మార్చడం ద్వారా మీరు ఒక నిర్దిష్టమైన రంగును మార్చవచ్చు.  తర్వాత, మీరు ఎరేజరును క్లిక్ చేసినప్పుడు, రంగును మార్చడానికై మీరు కుడి క్లిక్ చేయవచ్చు.  ఒక్కో మార్పు చేయడానికి ఎడిట్ మెనూ నుండి అన్-డూ ను క్లిక్ చేయడం ద్వారా మీరు మూడు మార్లు అన్-డూ చేసుకోవచ్చు.

**రంగుతో నింపండి**

ఒక ప్రదేశమును లేదా వస్తువును రంగుతో నింపడానికి టూల్ ను వాడండి. ఆబ్జెక్టు యొక్క లోపల ఎక్కడైనా మౌస్ పాయింటరును ఉంచి, ఎడమ బటన్ ను ప్రస్తుత ఫోర్ గ్రౌండ్ కలర్ నింపడానికి మరియు కుడి బటన్ ను బ్యాక్ గ్రౌండ్ కలర్ తో నింపడానికి ఉపయోగించండి. ఒకవేళ నింపబడిన ఆకారము యొక్క బోర్డరులో ఏవేని బ్రేక్స్ గనక ఉన్నట్లయితే, నింపబడే రంగు ఆ బ్రేక్స్ ద్వారా మిగిలిన డ్రాయింగ్ ఏరియాకు లీక్ అవుతుంది. వ్యూ మెనూ ను క్లిక్ చేసి, జూం వైపుకు గురి చేసి, పెద్ద సైజు లేదా కస్టం ను క్లిక్ చేయడం ద్వారా ఏవేని తెరచుకొన్న వాటిని గమనించి, వాటిని మూసి వేయవచ్చు. కలర్ బాక్స్ యొక్క ఎడమ వైపున డిఫాల్ట్ బ్యాక్ గ్రౌండ్ మరియు ఫోర్ గ్రౌండ్ రంగులు కనిపిస్తాయి.

**ఐ డ్రాపర్**

ఒక ప్రదేశము లేదా ఆబ్జెక్టు నుండి మరొకదానికి రంగును కాపీ చేయడానికి ఐ డ్రాపరును ఉపయోగించండి. ఫోర్ గ్రౌండ్ రంగును తీసుకోవడానికి ఎడమ బటన్ ను, బ్యాక్ గ్రౌండ్ కలర్స్ కోసం కుడి బటన్ ను ఉపయోగించండి.

**జూమ్**

ఈ టూల్ ను ఉపయోగించి, ఎడిటింగ్ అవసరం కొరకు డ్రాయింగ్ యొక్క ఏ భాగము యొక్క వీక్షణ నైనా మీరు మార్చవచ్చు. 800% వరకూ దానిని గరిష్టము చేయవచ్చు. టూల్ బాక్స్ యొక్క అడుగున వివిధ జూమింగ్ శాతముల జాబితా 1x, 2x, 6x, 8x లాగా కనిపిస్తుంది. అనగా వరుసగా 100%, 200%, 600% మరియు 800% అని అర్ధము.

**పెన్సిల్**

స్వేచ్ఛగా గీసే ఒక గీతను గీయడానికై, టూల్ ను సెలెక్ట్ చేసి, ఒక గీత గీయడానికై దానిని లాగండి. ఫోర్ గ్రౌండ్ మరియు బ్యాక్ గ్రౌండ్ రంగులలో గీయడానికి మీరు ఎడమ మరియు కుడి బటన్లను ఉపయోగించవచ్చు.

**బ్రష్**

స్వేచ్ఛగా చేతితో ఏదేని డ్రాయింగ్ చేయడానికి, ఈ టూల్ ను ఉపయోగించండి. క్యాలిగ్రాఫీ డ్రాయింగ్ కోసం ఇక్కడ మీరు బ్రష్ మందమును, అదే విధంగా బ్రష్ ఆకారమును మార్చుకోగలిగే ఒక సౌకర్యాన్ని పొందుతారు. ఈ సౌకర్యమును పొందడానికై, టూల్ బాక్స్ యొక్క అడుగు భాగములో కనిపించే చిన్న బాక్స్ నుండి బ్రష్ షేప్ ను మరియు సైజును సెలెక్ట్ చేయండి. ఏదైనా గీయడానికి, టూల్ ను సెలెక్ట్ చేసి, కావలసిన విధంగా మౌస్ పాయింటరును లాగండి.

**ఎయిర్ బ్రష్**

స్ప్రే పెయింటింగ్ కోసం ఈ టూల్ వాడండి. టూల్ బాక్స్ కు దిగువన గల సైజు బాక్సు నుండి తగిన సైజును ఎంపిక చేసుకొని, స్ప్రే సైజును మీరు మార్చుకోగలుగుతారు. పెద్ద సైజు కనీస సాంద్రత రంగును మరియు చిన్న సైజు ఎక్కువ సాంద్రత గల రంగునూ ఇస్తాయి. స్ప్రే చేయడానికై, పాయింటరును లాగండి. ఫోర్ గ్రౌండ్ మరియు బ్యాక్ గ్రౌండ్ రంగులు పొందడానికి మీరు ఎడమ మరియు కుడి బటన్లను ఉపయోగించవచ్చు.

**టెక్స్ట్**

టైపు చేయడానికి మరియు టెక్స్టును ఫార్మాట్ చేయడానికి ఈ టూల్ ను వాడండి. ఒక టెక్స్ట్ ఫ్రేము చేయడానికి టూల్ ను సెలెక్ట్ చేసి, దానిని లాగండి. మీరు కావాలనుకొన్న సైజుకై పాయింటరును ఐమూలగా లాగండి. టెక్స్ట్ ను ఫార్మాట్ చేయడానికై స్క్రీన్ మీద తక్షణమే టెక్స్ట్ టూల్ బార్ ప్రత్యక్షమవుతుంది. ఏదైనా కారణము చేత అది అందుబాటు కానట్లయితే, దానిని యాక్టివేట్ చేయడానికై View menu>Text Tool bar కు వెళ్ళండి. టెక్స్ట్ టూల్ బార్ యందు సైజు కోసం మీరు అప్లై చేయగలిగే ఫాంట్స్ ఆప్షన్, స్టైల్, ఎంపిక చేసుకొన్న టెక్స్ట్ కు మీరు కావాలనుకుంటున్న టెక్స్ట్ యొక్క రంగు మొదలైనవి ఉంటాయి. టెక్స్ట్ ఫ్రేము లోపల క్లిక్ చేసి, టెక్స్ట్ ను టైప్ చేయండి మరియు ఆ తర్వాత అవసరమైతే దానిని ఫార్మాట్ చేయండి. అయినప్పటికీ, టెక్స్ట్ టూల్ ను సెలెక్ట్ చేసుకొన్నప్పుడు, టెక్స్ట్ ను మాత్రమే మీరు పేస్ట్ చేయగలుగుతారు. గ్రాఫిక్స్ ను మీరు పేస్ట్ చేయలేరు.

**లైన్** 

ఒక సరళరేఖను గీయడానికై మీరు ఈ టూల్ ను ఉపయోగించవచ్చు. విడగొట్టలేని అడ్డము, నిలువు లేదా 45-డిగ్రీల వాలు గీతను గీయడానికి, మౌస్ పాయింటరును లాగుతున్నప్పుడు షిఫ్ట్ కీని క్రిందికి నొక్కి పట్టుకోండి. మీకు అవసరమైతే గీత మందమును కూడా మీరు మార్చుకోవచ్చు.

**కర్వ్ (వంపు)** 

ఒక వంపు గీతను గీయడానికి కర్వ్ టూల్ ను ఉపయోగిస్తారు. ఒక వంపు గీయడానికై, ముందుగా ఒక సరళరేఖ గీయండి, మరియు ఆ తర్వాత ఆర్క్ లను చేయడానికై ఏ దిశలోనైనా మౌస్ పాయింటరును లాగండి. ఒక్కో వంపు కనీసం ఒక చాపము (ఆర్క్) ను కలిగియుండాలి, అయితే రెండు కంటే ఎక్కువ ఉండకూడదు.

**దీర్ఘ చతురస్రము** 

ఒక దీర్ఘ చతురస్రము లేదా చతురస్రమును గీయడానికి ఈ టూల్ ను ఉపయోగిస్తారు. ఒక దీర్ఘ చతురస్రమును గీయడానికై, టూల్ ను సెలెక్ట్ చేసుకొని, దానిని ఐమూలగా లాగండి. ఒక చతురస్రమును గీయడానికై, మౌస్ పాయింటరును లాగుతున్నప్పుడు షిఫ్ట్ కీని క్రిందికి నొక్కి పట్టుకోండి. మీరు దీర్ఘచతురస్రము లేదా చతురస్రము యొక్క అంచు మందమును మార్చవచ్చు మరియు కేవలం ఔట్ లైన్, ఔట్ లైన్ నింపడం లేదా నింపడం మాత్రమే వంటి బొమ్మను గీచే ఏ శైలినైనా సరే ఎంచుకోవచ్చు. మందమును మార్చడానికై, లైన్ లేదా కర్వ్ టూల్ ను సెలెక్ట్ చేసుకొని, తర్వాత డ్రాయింగ్ లో అదే మందము రావడానికై దీర్ఘచతురస్రమును సెలెక్ట్ చేసుకోండి. ఫోర్ గ్రౌండ్ మరియు బ్యాక్ గ్రౌండ్ రంగులు ఉపయోగించడానికై ఇక్కడ మీరు ఎడమ మరియు కుడి బటన్లను ఉపయోగించవచ్చు.

**బహుభుజి** 

రెండు భుజములకు మించి మూసుకుపోయి ఉన్న ఏ ప్రదేశమునైనా గీయడానికి ఈ టూల్ ఉపయోగించబడుతుంది. ఒక బహుభుజిని గీయడానికై, పాయింటరును లాగి ప్రతి మూలపైనా క్లిక్ చేయండి, మరియు అది పూర్తయిన తర్వాత డబుల్ క్లిక్ చేయండి. కేవలం 45-డిగ్రీలు మరియు 90-డిగ్రీల కోణాలకు ఉపయోగించడానికై, లాగేటప్పుడు షిఫ్ట్ కీని క్రిందికి నొక్కి పట్టుకోండి. టూల్ బాక్స్ యొక్క అడుగున గల ఒక ఫిల్ స్టైల్ ను క్లిక్ చేసి, మీరు రంగులతో నింపిన బహుభుజిని ఏర్పరచవచ్చు.

**అండాకారము** 

ఈ టూల్ ఉపయోగించి మీరు ఒక అండాకారము లేదా వృత్తమును గీయవచ్చు. టూల్ ను సెలెక్ట్ చేసి, పాయింటరును ఐమూలగా లాగండి. కచ్చితమైన వృత్తమును గీయడానికై, లాగేటప్పుడు షిఫ్ట్ కీని క్రిందికి నొక్కి పట్టుకోండి. టూల్ బాక్స్ యొక్క అడుగున గల ఒక ఫిల్ స్టైల్ ను క్లిక్ చేసి, మీరు రంగులతో నింపిన అండాకారము లేదా వృత్తమును ఏర్పరచవచ్చు. లైన్ రంగును మార్చడానికి కలర్ బాక్సులోని కొత్త రంగుపై క్లిక్ చేయండి, లేదా నింపిన రంగును మార్చడానికై కొత్త రంగుపై రైట్ క్లిక్ చేయండి.

**గుండ్రటి మూలలు గల దీర్ఘచతురస్రము** 

ఈ టూల్ యొక్క ఉపయోగము దీర్ఘచతురస్రము యొక్క టూల్ లాగానే. ప్రత్యేకించి ఇది దీర్ఘచతురస్రానికి గుండ్రటి మూలలను ఏర్పరుస్తుంది.

**మెనూలు**

ఒక పెయింట్ ఫైల్ ను తారుమారు చేయడానికై పెయింట్ లేదా పెయింట్ బ్రష్ వివిధ రకాల మెనూ ఆప్షన్లను ఇస్తుంది. అవి పని చేసే ఏరియాను బట్టి మెనూలు కేటగరీలుగా చేయబడ్డాయి. ఫైల్ మానిపులేషన్ కోసం మీకు ఫైల్ మనూ వస్తుంది, అదే విధంగా ఏ డ్రాయింగ్ మ్యానిపులేషన్ కైనా మీరు ఎడిట్ మెనూ తో పని చేయాల్సి ఉంటుంది. అన్నింటినీ కలిపి ఇది ఫైల్, ఎడిట్, వ్యూ, ఇమేజ్, కలర్స్ మరియు హెల్ప్ వంటి ఆరు మెనూలకు సపోర్టు చేస్తుంది.

**ఫైల్ మెనూ** ఈ మెనూ, వివిధ ఫైల్ ఆపరేషన్ ఆప్షన్లను కలిగి ఉంటుంది.

**న్యూ (కొత్త)**

పెయింట్ లో కొత్త ఫైలును ఏర్పరచడానికి ఈ ఆప్షన్ ఉపయోగించబడుతుంది. మీరు ఏదైనా ఫైలుతో పని చేస్తున్నప్పుడు ఈ ఆప్షన్ ను గనక సెలెక్ట్ చేసుకొన్నట్లయితే, ఫైలు గనక సేవ్ చేయబడనట్లయితే, మీరు ప్రస్తుత ఫైలు లోపల మార్పులను చేయాలనుకుంటున్నారా లేదా అని అది తక్షణమే అడుగుతుంది. లేదంటే అది నేరుగా ఒక కొత్త ఫైలును ఇస్తుంది. ఈ ఆప్షన్ ను పని చేయించడానికి ఉపయోగించే షార్ట్ కట్ Ctrl + N.

**ఓపన్**

పెయింట్ లోని ఏదేని ప్రస్తుతమున్న ఫైలును ఓపన్ చేయడానికి ఈ ఆప్షన్ ఉపయోగించబడుతుంది. కావలసిన ఫైలును ఓపన్ చేయడానికి ముందు మీరు ఏదైనా ఫైలుతో పని చేస్తున్నట్లయితే, మీరు ప్రస్తుత మార్పులను సేవ్ చేయాలనుకుంటున్నారా లేదా అని అది అడుగుతుంది. మీ నుండి నిర్ధారణ పొందిన తర్వాత అది ప్రస్తుత ఫైలును మూసి వేసి, కావాల్సిన దానిని తెరుస్తుంది. ఈ ఆప్షన్ కొరకు షార్ట్ కట్ Ctrl + O.

**సేవ్**

ఏదైనా ఫైలును హార్డ్ డిస్క్, ఫ్లాపీ డిస్క్ లేదా కాంపాక్ట్ డిస్క్ మీద శాశ్వతంగా సేవ్ చేయడానికి దీనిని ఉపయోగిస్తారు. మీరు ఫైలును గనక మొదటి సారిగా సేవ్ చేస్తున్నట్లయితే, ఫైల్ పేరును అడిగే సేవ్ యాజ్ అనే డైలాగ్ బాక్స్ ప్రత్యక్షమవుతుంది. అయితే ఆ ఫైలు ఒక పేరు క్రింద అప్పటికే సేవ్ చేయబడి ఉన్నట్లయితే, అది మరొక పేరు కోసం అడగదు. మునుపటి పేరు క్రిందనే తాజా మార్పులు సేవ్ చేయబడతాయి. పెయింట్ ఫైల్ యొక్క డిఫాల్ట్ విస్తరణ .BMP, ఇది ఫైలు పేరుకు ఆటోమేటిక్ గా చేర్చబడి ఉంటుంది. ఈ ఆప్షన్ కొరకు షార్ట్ కట్ Ctrl + S.

**సేవ్ యాజ్**

ఈ ఆప్షన్ కూడా ఒక కొత్త ఫైలును లేదా ఒక కొత్త పేరు క్రింద ప్రస్తుతమున్న ఫైలును సేవ్ చేయడానికి ఉపయోగించబడుతుంది. ప్రస్తుతమున్న ఫైలును ఒక కొత్త పేరు క్రింద మార్పు చేసి సేవ్ చేయడానికి ఈ ఆప్షన్ ను ఉపయోగించండి. ఒక కొత్త పేరును ఇవ్వడానికి అది మీకు వీలు కల్పిస్తుంది.

**ప్రింట్ ప్రివ్యూ**

ఈ ఆప్షన్ ప్రింటింగ్ యొక్క ముందస్తు వీక్షణను మీకు అందిస్తుంది. తద్వారా ప్రింటరు నుండి వచ్చే అంతిమ ఔట్ పుట్ ఏమిటో మీకు తెలుస్తుంది.

**పేజ్ సెటప్**

ఈ ఆప్షన్ ఉపయోగించి డాక్యుమెంట్ యొక్క పేపర్ సైజును, ఓరియెంటేషన్ ను మరియు సరియైన విషయాంశాలను ఆ డాక్యుమెంట్ లోపల పొందడానికై పేజీ మార్జిన్లను కూడా ఇక్కడ మీరు సెట్ చేయవచ్చు. ప్రింటవుట్ కూడా మీరు సెట్ చేసిన అమరికల ఆధారంగానే తగినట్లుగా ఉంటుంది.

**ప్రింట్**

ఈ ఆప్షన్ మీకు ప్రింటర్ ద్వారా పేపర్ మీద ప్రస్తుతము ఓపన్ చేసియున్న డాక్యుమెంట్ యొక్క హార్డ్ కాపీని లేదా ప్రింటవుట్ ను అందిస్తుంది. అది ఒక ప్రింట్ డైలాగ్ బాక్స్ ను అందిస్తుంది, అక్కడ మీరు సరియగు ప్రింటర్ పేరును, కాపీల సంఖ్యను, ప్రింట్ చేయవలసిన పేజీల వరుసను, ప్రింటర్ కోసం పేపర్ సెట్టింగ్ మున్నగు వాటిని సెలెక్ట్ చేయాల్సి ఉంటుంది. ఈ డైలాగ్ బాక్సును లేపడానికి ఉపయోగించే షార్ట్ కట్ Ctrl + P.

**ఎగ్జిట్**

ఈ ఆప్షన్, పెయింట్ ను క్లోజ్ చేయడానికి వీలు కల్పిస్తుంది. మీరు ఏదైనా ఫైలుతో పని చేస్తూ ఉండి, ఈ ఆప్షన్ ను గనక క్లిక్ చేసినట్లయితే, ఇది సేవింగ్ కొరకు నిర్ధారణలను అడుగుతుంది. మీరు “యస్” అని చెప్పినట్లయితే, అంతిమంగా అది పెయింట్ ని క్లోజ్ చేస్తుంది. ఈ ఆప్షన్ ను పొందడానికై షార్ట్ కట్ Alt + F4.

**ఎడిట్ మెనూ**

డ్రాయింగును మార్పులు చేయడానికి ఈ మెనూ వివిధ ఆప్షన్లను కలిగి ఉంటుంది.

**అన్ డూ**

ఆఖరుగా చేసిన పనులను రద్దు చేయడానికి ఈ ఫీచర్ యూజరుకు వీలు కల్పిస్తుంది. దీనికి షార్ట్ కట్ Ctrl + Z.

**రిపీట్**

అన్-డూ చేసిన పనిని రద్దు చేయడానికి ఈ ఆప్షన్ మీకు సహాయపడుతుంది. ఉదాహరణకు, అన్-డూ ను ఉపయోగించి మీరు ఏదైనా పనిని రద్దు చేసి ఉండి, మీ డాక్యుమెంట్ నుండి రద్దయిన ప్రభావమును మీరు వెంటనే రద్దు చేయాలనుకుంటే, అప్పుడు రిపీట్ కమాండును ఉపయోగించి ప్రతము చేసిన రద్దులను రద్దు చేయాల్సి ఉంటుంది. ఇది పూర్తిగా అన్-డూ ఆప్షన్ మీద ఆధారపడి ఉంటుంది. మీరు వరుసగా గనక రెండు మార్లు అన్ డూ ఆప్షన్ ను ఉపయోగించినట్లయితే, రిపీట్ ఆప్షన్ ను కూడా రెండు మార్లు ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ ఆప్షన్ యొక్క షార్ట్ కట్ F4.

**కట్**

డ్రాయింగు యొక్క ఏదేని సెలెక్ట్ చేయబడిన భాగమును తొలగించడానికి ఇది ఉపయోగించబడుతుంది. ఈ ఆప్షన్ కొరకు షార్ట్ కట్ Ctrl + X

**కాపీ:**

డ్రాయింగ్ ఏరియా నుండి సెలెక్ట్ చేయబడిన భాగము యొక్క కాపీని పంపించడానికి ఈ ఆప్షన్ ఉపయోగించబడుతుంది. దీనికి షార్ట్ కట్ Ctrl + C.

**పేస్ట్**

క్లిప్ బోర్డ్ కంటెంటును డాక్యుమెంట్ ఏరియాకు తిరిగి రప్పించడానికి ఈ ఆప్షన్ ఉపయోగించబడుతుంది. కట్ లేదా కాపీ ఆప్షన్ ఉపయోగించి మీరు ఎప్పుడు ఏదేని విషయాన్ని క్లిప్ బోర్డుకు పంపించినా, అది తాజా కంటెంటును మాత్రమే ఉంచుకొంటుంది మరియు మునుపటి కంటెంటు తాజా కంటెంటుపై దిద్ది వ్రాయబడుతుంది. ఈ ఆప్షన్ కొరకు షార్ట్ కట్ Ctrl + V

